టీజీ సీపీజీఈటీ అభ్యర్థుల రిపోర్టింగ్ తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 13: రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టీజీ సీపీజీఈటీ-202 4 మొదటి దశ సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కళాశాలల్లో రిపోర్టింగ్ చేసే తేదీతో పాటు, రెండో దశ రిజిస్ట్రేషన్ తేదీలను మార్చినట్లు సీపీజీఈటీ ఇన్‌చార్జి కన్వీనర్ ప్రొఫెసర్ పి.జలపతి తెలిపారు. మొదటి దశలో సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో రిపోర్టు చేయాలని సూచించారు. రెండో దశ కౌన్సిలింగ్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ 21వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

బీఫార్మసీ పరీక్ష ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీఫార్మసీ ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతో పాటు బీఫార్మసీ ఎనిమిదో సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశారు.

పీజీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్‌ఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఈనెల 19నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

డిగ్రీ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ అన్ని కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 19వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలను అక్టోబర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు
- గులాబీ నేతలను గృహనిర్బంధం చేసిన పోలీసులు
- అక్రమ అరెస్టులపై మండిపడిన నాయకులు

నీతాఫల్‌మండి, మెట్టుగూడ కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీతను అరెస్టు చేసిన చిలకలగూడ పోలీసులు

బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్‌ను హౌస్ అరెస్టు చేస్తున్న పోలీసులు

బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టేందుకు రంగం సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్ల నుంచి రాకుండా ముందస్తుగా హౌస్ అరెస్టులు చేశారు. అనంతరం అరెస్టు చేసి చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల పద్మారావుగౌడ్‌ను పోలీసులు గృహంలో నిర్బంధించారు. మోండా మార్కెట్ టకార బస్తీలోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకొని బయటికి వెళ్లకుండా ఆయనను నిరోధించారు. అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్, మెట్టుగూడ కార్పొరేటర్లు ప్రసన్నలక్ష్మి, హేమ, శైలజ, సునీతను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం చిలకలగూడ పీఎస్‌కు తరలించారు.

ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలి

ఎన్నో వొత్తిళ్లు, శాంతియుత ఉద్యమాలతో తెలంగాణను సాధించిన తమకు అరెస్టులు కొత్త కాదని, ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పద్మారావు అన్నారు.

హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బ తింటుంది

బొల్లారం: ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆందోళన చేసేందుకు సిద్ధమవగా శుక్రవారం ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిని బోయిన్‌పల్లిలోని వారి నివాసాల్లో సీఐ లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ఇచ్చిన హామీలను నేరవేర్చక విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎమ్మెల్యే గాంధీ చర్యలు హేయం

ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి దాడి చేయడం హేయమైన చర్య అని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నగరంలో ఒక ఎమ్మెల్యే మరొక ఎమ్మెల్యే ఇంటిపైకి దౌర్జన్యంగా వెళ్లి దాడి చేసిన సందర్భం ఇంతకు ముందు లేదన్నారు. ఎమ్మెల్యే అరికెపుడి ఫ్యాక్షనిజం మాదిరిగా గుండాలతో కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారని మండిపడ్డారు.

నగర ప్రతిష్టను దెబ్బ తీయొద్దు

బేగంపేట్: హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీయవద్దని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మారేడ్‌పల్లిలోని తన నివాసంలో మారేడ్‌పల్లి పోలీసులు సీఐ నోముల వెంకటేశ్ ఆధ్వర్యంలో బయటకు వెళ్లకుండా అడ్డుకొన్నారు. తన ఆరోగ్యం బాగా లేదని డాక్టర్ అపాయింట్‌మెంట్ ఉన్నది వెళ్లాలని వివరించినా పోలీసులు వినిపించుకోలేదు. ఆయన మాట్లాడుతూ దాడులు ప్రతిదాడులు తగదన్నారు. హౌస్ అరెస్ట్ అయిన వారిలో తలసానితో పాటు పార్టీ నాయకులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ, కిషోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతలపై పోలీసుల నిర్బంధం

ఉస్మానియా యూనివర్సిటీ: బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతారనే ముందుచూపుతో తార్నాకలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజను అదుపులోకి తీసుకుని హౌస్ అరెస్టు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నడిచేది గాంధీ పాలన కాదని గాడ్సే పాలన అని దుయ్యబట్టారు.

ప్రజా పాలన కాదు..రౌడీ రాజ్యం

మారేడ్‌పల్లి: కంటోన్మెంట్ ఆరో వార్డులోని వాహనినగర్‌లో బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్‌ను శుక్రవారం కార్జాన పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. తన నివాసంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకున్న నాగేశ్‌ను ఎస్ఐ నరేశ్ సిబ్బందితో కలిసి హౌస్ అరెస్టు చేయడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్బంధాలు, ఆంక్షలు తమకు కొత్తేమి కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన లేదని, రౌడీ రాజ్యం కొనసాగుతుందన్నారు. హౌస్ అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జంగిలి రాజు, రావుల సతీశ్, మీసా యాదగిరి, సత్యనారాయణ, కార్తీక్ ఉన్నారు.

కార్పొరేటర్ల గృహనిర్బంధం

అడ్డగుట్ట: రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతుందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. తుకారాంగేట్ పోలీసులు ముందస్తుగా అడ్డగుట్ట కార్పొరేటర్‌ను ఉదయమే వారి ఇంట్లో గృహనిర్బంధం చేశారు. సీతాఫల్‌మండి, మెట్టుగూడ కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీతలను చిలకలగూడ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు హేమ, సునీతలు మాట్లాడుతూ ఉద్యమాలు, నిరసనలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమి కాదని, ఉద్యమంలో నుంచి పుట్టిన పార్టీ తమదని అన్నారు.

బీఆర్ఎస్వీ నేత తుంగ బాలును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కార్పొరేటర్ కంది శైలజను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మిని గృహనిర్బంధం

పాఠశాల అభివృద్ధి కమిటీకి ఎమ్మెల్యే ప్రశంస

ఎమ్మెల్యే తలసానికి రిజిస్ట్రేషన్ పత్రం అందజేస్తున్న పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 13: పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జి.స్వరూప, కమిటీ అధ్యక్షుడు ఇ.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బి.నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు ఆర్.రాజు, కోశాధికారి వీజే శేషగిరిరావు, కార్యదర్శి పి.గోపి, డి.భరత్‌భూషణ్, కె.మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు బాధ్యతగా పాటించాలి

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్రాజు

బేగంపేట్, సెప్టెంబర్ 13: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏసీపీ శంకర్రాజు సూచించారు. రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశాలపై శుక్రవారం ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అవినాష్ కాలేజ్ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఏసీపీ మాట్లాడుతూ త్రిపుల్ రైడింగ్ చేస్తూ కిందపడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరు బాధ్యతగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరమని సూచించారు. నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదని, అలాగే జైలు శిక్ష కూడా పడే అవకాశముందన్నారు. కార్యక్రమంలో రెండు వందల మంది అవినాష్ కాలేజ్ విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ శ్రీకాంత లహరి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీలో కోచ్ నరసింహ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్న విద్యార్థి బొలిశెట్టి అవనీశ్‌కు ఈనెల 10 నుంచి 13 వరకు తమిళనాడులోని కర్రైకుడిలో జరిగిన సీబీఎస్ఈ సౌత్ జోన్ తైక్వాండో పోటీల్లో బొలిశెట్టి అవనీశ్ స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా కోచ్ నరసింహ, విద్యార్థి తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు. – బొల్లారం

బేగంపేట్ మహిళా డిగ్రీ కళాశాలలో హిందీ దీవస్

డిగ్రీ కళాశాలలో జరిగిన హిందీ దీవస్ వేడుకల్లో పాల్గొన్న వక్తలు, విద్యార్థినులు

బేగంపేట్, సెప్టెంబర్ 13: జాతీయ భాష హిందీ అభివృద్ధికి మరింత కృషి జరగాలని ఎస్ఎండీ మొహికర్ విద్యాలయం, హిందీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దత్తా సాకోలే అన్నారు. బేగంపేట్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం హిందీ దీవస్‌ను ప్రిన్సిపాల్ కె.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాకోలే మాట్లాడుతూ ప్రాంతీయ, ఆంగ్ల భాషకు ప్రాధ్యాన్నమున్న వారికి హిందీలో ప్రవేశం ఉండాలన్నారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందీ విభాగం అధ్యక్షుడు ముధుకర్‌రావు, అప్సరున్నీసా బేగం, మృదుల, నందిని, సునీత, పద్మాకుమారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డీజేఎఫ్ రాష్ట్ర సభను జయప్రదం చేయాలి

బోయిన్‌పల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

బొల్లారం, సెప్టెంబర్ 13: జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేశ్ అన్నారు. ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే చైతన్య సభ పోస్టర్‌ను శుక్రవారం బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబురావు, కార్యవర్గ సభ్యుడు రాయుడు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు, విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 13: ప్రగతి శీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రొఫెసర్ కాశీం, డాక్టర్ కొండా నాగేశ్వరరావు అన్నారు. పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన కాశీం, నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో పీడీఎస్‌యూ క్రియాశీల పాత్ర పోషిస్తోందన్నారు. పీడీఎస్‌యూ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 30న ఓయూ రాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సభకు విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రామకృష్ణ, ఆజాద్, అనిల్, నరేందర్, భాస్కర్, ప్రవీణ్, కావ్య, పూర్వ విద్యార్థి నాయకులు హన్మేశ్, ఎస్ఎల్ పద్మ, కేఎస్ ప్రదీప్, అరుణ్‌కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా గణనాథుడికి పూజలు

పార్సిగుట్ట సంజీవపురంలో పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్రెండ్స్ అసోసియేషన్, కడక్‌పురా, శ్రీబాల గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వద్ద బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి పూజలు



సంచారపురి, వాయునగర్‌కాలనీ మండపాల్లో పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 13: వినాయక చవితి సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి విగ్రహాలు వాడవాడలా పూజలు అందుకుంటున్నాయి. భక్తులు పూజలు నిర్వహిస్తూ, తమ భక్తిని చాటుకుంటున్నారు. పార్సిగుట్ట సంజీవపురంలోని జై భారతి హరిజన సేవా సంఘం గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన పార్వతీ తనయుడికి పూజలు నిర్వహించారు. నేతాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని పలువురు సందర్శించి, పూజలు చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, మద్దెర్ల శ్యాంసుందర్, రాజ్‌కుమార్, గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు జైమల్లేశ్, రుదిరి, రాజు, లక్ష్మణ్, నర్సింగ్‌రావు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌కాలనీ గణేశ్ మండపంలో జలమండలి డీజీఎం వంశీకృష్ణ దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి యాదవబస్తీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

ఎస్ఆర్‌నగర్ ఎస్ఆర్టీ మండపంలో కుంకుమార్చనలో మహిళలతో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

నేతాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్రహానికి పూజలు చేసిన నాయకులు

తుది శ్వాసవరకు సిద్ధాంతాన్ని ఆచరించిన ఏచూరి

నివాళులర్పిస్తున్న నాయకులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 13: నమ్మిన సిద్ధాంతాన్ని తుడి శ్వాసవరకు ఆచరించిన నేత సీతారాం ఏచూరి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.యాదగిరి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని మనువాదులు ఏలుతున్న క్రమంలో సీతారాం ఏచూరి లాంటి గొప్పవ్యక్తిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకికవాదం, అనగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలను నిర్మించిన నేత సీతారం ఏచూరి అని కొనియాడారు. సీపీఐ నాయకులు శ్రీనివాస్, గౌస్, యాదగిరి, వెంకట్, మల్లేశ్, హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

ఉస్మానియా యూనివర్సిటీ: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఓయూ, తార్నాకల్లో నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థి నాయకులు ఆర్ఎల్ మూర్తి, కోట శ్రీనివాస్‌గౌడ్, రవినాయక్, లెనిన్, ఆజాద్, రామకృష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, మల్సూర్, ఉదయ్, సాయిభగత్, అనిల్, ప్రవీణ్, నాగేశ్వరి, స్నేహిత, పవన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఐ నేతలు కొమురెల్లి బాబు, గౌరీ నాగరాజు, శ్రీహరి, గువ్వల మల్లేశ్, రవికాంత్, సయ్యద్‌గౌస్, యాదగిరి, రవి, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

ఎస్పీ కాలేజీలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఐసీఐసీఐ అధికారులు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 13: చదువుతో పాటు నైపుణ్య శిక్షణ పొందిన వారికి అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. పద్మారావు నగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో శుక్రవారం ఐసీఐసీఐ ఫౌండేషన్ సెల్లింగ్ స్కిల్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఎన్.హేమలత మాట్లాడుతూ డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి సామాజిక బాధ్యతలో భాగంగా ఐసీఐసీఐ సంస్థ 41 కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ జోనల్ హెడ్ ఆసిఫ్ ఇక్బాల్, జోనల్ రిటైల్ హెడ్ రాజీవ్ మాదిరెడ్డి, ఐసీఐసీఐ బ్యాంక్ టాస్క్ హెడ్ పి.శివ, రీజినల్ టాస్క్ హెడ్ టి.శరత్, ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.సైమన్‌రాజ్, కళాశాల కార్యదర్శి జీవీ రంగారెడ్డి, కోశాధికారి సీజే శ్రీనివాస్‌రావు, ఓజీఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాలచారి, ఎగ్జిబిషన్ సొసైటీ బి.సత్యేందర్, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ అమర్నాథ్‌శర్మ, పరిపాలన అధికారి రాహుల్ పాల్గొన్నారు.

17న జరగాల్సిన వివిధ లా కోర్సుల పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 17న జరగాల్సిన వివిధ లా కోర్సుల పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షలను తిరిగి ఈ నెల 23న నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రం, సమయాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఇంటి వద్ద భద్రత కట్టుదిట్టం

అడ్డగుట్ట, సెప్టెంబర్ 13: ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయిలో నడుస్తూ ఉద్రిక్తతకు దారితీస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుకారాంగేట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. తుకారాంగేట్ సీఐ శంకర్ నేతృత్వంలో పోలీసులు శుక్రవారం ఉదయం నుంచి ఎమ్మెల్యే ఇంటి వద్ద గస్తీని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను ఇంటి బయటికి రావద్దని పోలీసులు కోరడంతో ఆయన అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకొని పోలీసులకు సహకరించారు.

NOTICE IS HEREBY GIVEN THAT THE FOLLOWING

Under the instructions of my client, Mr. Rohit Naidu, S/o Late V. Shekhar Naidu, notice is here by given to the general public that the following property link documents have been lost:

1. Document No. 1173 of 1998
2. Document No. 2573 of 2006

These documents pertain to the R/o 12-13-476/202/B, INNOVATION ENCLAVE, Street no. 2, Lane 5, Tarnaka, Hyderabad, TG - 500017 If any person/s who finds it, it is requested to return the same to us at the above mentioned address This is for your information and records.

Sd/- **SIDDARTH PATHIPAKA**
Adv. High Court & District Court Telangana
Pathipaka Law Firm
Office: Flat No.101, RK Mansion, RK Nagar, Beside MLA Camp Office, Med-Malkajgiri, TS-500047.
Cell: 8106007809